epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 99 | శనివారం | 24.08.2024




2 లో

## ఆర్ఓఆర్ చట్టంపై విస్తృత చర్చ

- అప్పీల్‌కు 90 రోజులు గడువు ఇవ్వాలి
- ఫీల్డ్ సర్వే చేసి హద్దులు వేయాలి
- మ్యుటేషన్, సక్సెషన్ కేసులకు వసూళ్లు చేయొద్దు
- పలు సూచనలు చేసిన అడ్వకేట్లు, అధికారులు

## నవాబుపేటలో ఔషధ శాఖ దాడి

- అనుమతిలేని క్లినిక్ నిర్వాహకుడిపై కేసు నమోదు
- పలు రకాల మందుల సీజ్



2 లో



2 లో

## 29న జిల్లాకు గవర్నర్

- ఏర్పాట్లను పరిశీలించిన గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం



## విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి

3

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం



## హరీశ్‌రావు దొంగ ధర్నాలు మానుకో

3

- మున్సిపల్ మాజీ చైర్మన్ వేముల్ల



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

2

- అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్

General News



# ఆర్ఓఆర్ చట్టంపై విస్తృత చర్చ

- **అప్పీల్‌కు 90 రోజులు గడువు ఇవ్వాలి**
- **ఫీల్డ్ సర్వే చేసి హద్దులు వేయాలి**
- **మ్యుటేషన్, సక్సెషన్ కేసులకు వసూళ్లు చేయొద్దు**
- **పలు సూచనలు చేసిన అడ్వకేట్లు, అధికారులు**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ అధ్యక్షతన ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్నలతో కలిసి నూతన ఆర్ఓఆర్ చట్టం 2024 ముసాయిదాపై శుక్రవారం చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నూతన ఆర్ఓఆర్ 2024 చట్టం రూపకల్పనలో ప్రజలు, రైతులు, రైతు సంఘాల నాయకులు, సీనియర్ అధికారులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ కోసం ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జనగామ ఆర్డీఓ కొమురయ్య మాట్లాడుతూ భూముల రికార్డింగ్ అథారిటీ తహసీల్దార్లకు ఇవ్వాలని, అప్పీల్ అధికారాలు ఆర్డీఓలకు, రీ అప్పీల్ అధికారాలు కలెక్టర్లకు ఇవ్వాలని, ఆ పైన సివిల్ కోర్టును ఆశ్రయించే విధంగా ఉండాలని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూ ఆర్డీఓ వెంకన్న మాట్లాడుతూ.. ఈ కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అందరూ స్వాగతించాలని కోరారు. ఎంతో వేగంగా, సులభ రీతిలో అయ్యే విధంగా ఈ చట్టాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వివిధ రంగాల ప్రజలు, రైతులు, సామాజిక కార్యకర్తలు, తదితరులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది కనకం రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం చాలా మంచి పరిణామం అన్నారు. సామాజిక కార్యకర్త కిష్టయ్య మాట్లాడుతూ.. భూముల సర్వే చేశాకే భూదార్ ఇస్తే బాగుంటుందని పేర్కొన్నారు. సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది సాధిక్ అలీ మాట్లాడుతూ భూముల వివరాలను ఆన్‌లైన్ కాకుండా పేపర్ పై రాసి ఇవ్వాలని, జమాబంధీ కావాలని, ఎంతో కొంత భూమి శిస్తు పెట్టాలని, అప్పీలుకు 90 రోజుల సమయం కేటాయించాలని, రెవెన్యూ కోర్టులు కాకుండా జ్యుడీషియరీ కోర్టులు రావాలని, 3 నెలల్లో 4 పేషీల్లో భూముల కేసులను ముగించాలని తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు, తమ్మడపల్లికి చెందిన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ కార్యాలయాల్లో సరిపడా సిబ్బంది ఉండాలని, ఫీల్డ్ సర్వే చేయకుండా హద్దులు నిర్వహించకూడదన్నారు. తరిగొప్పుల తహసీల్దార్ చారి మాట్లాడుతూ పహానీలు కచ్చితంగా ప్రింట్ అవుట్ తీసుకొని పెట్టుకోవాలని, మ్యుటేషన్, సక్సెషన్ కేసులకు ఎలాంటి వసూళ్లు చేయకుండా నమోదు చేయాలని తెలిపారు. అంతకుముందు ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ వర్గాల వారి సందేహాలకు విశ్రాంత తహసీల్దార్ శంకరయ్య, సంబంధిత రెవెన్యూ అధికారులు సమాధానాలు ఇచ్చారు.

# 29న జిల్లాకు గవర్నర్

### ఏర్పాట్లను పరిశీలించిన గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం

**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 29న జనగామ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వివిధ శాఖలను సందర్శించి పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటనకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టిసారించాలని పేర్కొన్నారు. అందుకు తగిన అన్ని ఏర్పాట్లపై జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జనగామ మండలంలోని ఓబులకేశ్వాపూర్ గ్రామ పంచాయతీలో గల వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద గల మినీ ఆడిటోరియాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 20 మంది రచయితలు, కళాకారులు, జాతీయ, రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ల మరమ్మతులు, పరిశుభ్రత చర్యలు చే



పట్టాలని, భోజన వసతులు, తాగునీరుకు సంబంధించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- **సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**జనగామ, మన చౌరాస్తా :** రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సూచించారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్ డి.ఎస్ చౌహన్ ఆదేశాలతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని హనుమకొండ రోడ్‌లో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడి అనంతరం స్టాకును పరిశీలించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమం కోసం నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు . అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట సివిల్ సప్లై డీఎం హథిరాం, పౌరసరఫరాల అధికారిని సరస్వతి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సివిల్ సప్లై డీటీ శ్రీనివాస రావు ఉన్నారు.



# అనుమతిలేని క్లినిక్ నిర్వాహకుడిపై కేసు నమోదు

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** అనుమతిలేకుండా క్లీనిక్ నిర్వహిస్తున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఔషద నియంత్రణ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రాజ్యలక్ష్మి



తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాజ్యలక్ష్మితో పాటు ఔషద తనిఖీ అధికారులు ఏలే బాలకృష్ణ, అరవింద్ బృందం మండలంలోని నవాబుపేటలోని మృదుల క్లినిక్‌లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. అలికట్టి కృష్ణ అనే వ్యక్తి అర్హత లేకున్నా డాక్టర్‌గా క్లినిక్ నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. అనుమతులు లేకుండా అల్లోపతి మందులను సీజ్ చేయడంతో పాటు సెక్షన్ 18 సి డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో నవాబుపేట సబ్ సెంటర్ కు చెందిన గాయత్రి, నల్ల ఇందిరమ్మ పాల్గొన్నారు.

Local News



# విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి

- **స్టేషన్‌ఘన్‌పూర్‌లో 220 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి**
- **ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జనగామ, మన చౌరాస్తా :** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు నాణ్యతతో కూడిన విద్యుత్ అందించాలన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఐదు మండలాల్లో 7 సెక్షన్లు మాత్రమే ఉన్నాయని, మండలానికి రెండు సెక్షన్ల చొప్పున పది సెక్షన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 220 KV సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలు, రైతులకు నిరంతర విద్యుత్ సదుపాయం కొరకు మరో మూడు కొత్త సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సామర్థ్యం గల సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు అందించాలని వాటి మంజూరీ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన మీటర్లు మంజూరు చేయాలన్నారు. రఘునాథపల్లి పరిధిలో వ్యవసాయ కనెక్షన్లు అత్యధికంగా ఉన్నాయని, 220 కేవీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. విద్యుత్ ప్రజావాణితో పాటు, గ్రామస్థాయి ప్రజావాణి నిర్వహించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని చెప్పారు. అలాకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, ఎస్‌ఈ వేణుమాధవ్, డీఈలు లక్ష్మీనారాయణ, హుస్సేన్ నాయక్ , విజయ్ కుమార్, గణేష్, ఎస్ఏవో జయరాజు, ఇతర విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



# మాట తప్పిన హరీశ్‌రావు

**దొంగ ధర్నాలు మానుకో..**

**మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల**

**జనగామ, మన చౌరాస్తా :** రెండు లక్షల రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పి మాట తప్పిన హరీష్ రావు గుడిలో పాపా పరిహారం చేసుకోవాలని జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్లు వేమళ్ల సత్యనారాయణ, ఎర్రమల్ల సుధాకర్ అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచ రాములుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన హరీశ్‌రావు మాట తప్పారని మండిపడ్డారు. ఇప్పటికైనా హరీశ్‌రావు బేషరుతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేయాల్సి వస్తుందని పార్టీ కార్యకర్తలతో నాయకులతో దొంగ రైతు ధర్నాలు చేయిస్తున్నాడని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసి చూపించిందన్నారు. ఎక్కడైనా సాంకేతిక లోపాలు ఉంటే తప్ప రుణమాఫీ అందరికీ రైతులకు జరిగిందన్నారు. ఒకవేళ రుణమాఫీ జరగని రైతులకు మేలు చేయడం కోసం 33 జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసిందన్నారు. ఇవి తెలియకుండా రైతులను ఉసిగొల్పాలనే ఒక దురుద్దేశంతో హరీష్ రావు, కేటీఆర్ దొంగ ధర్నాలు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. సమవేశంలో జాయ మల్లేష్, రాగువుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా రాజు



**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామానికి చెందిన చెవ్వ రాజు ముదిరాజ్ ను ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల వేణు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సర్ధవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి మండల కేంద్రంలో బీజేపీని పటిష్టం చేస్తానన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పుప్పాల వేణుకు కృతజ్ఞతలు తెలిపారు .

# ఘనంగా లక్ష్మీ నారాయణ కల్యాణోత్సవం



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని బాణాపురం శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా లక్ష్మీ నారాయణ స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి మార్గదర్శనంలో ఈ కల్యాణాన్ని నిర్వహించారు. పట్టణానికి చెందిన 1008 మంది సౌభాగ్యవతులైన మహిళలు పాల్గొని తరించారు. శ్రావణ మాసంలో జరిగే ఈ ఉత్సవంలో పాల్గొనే మహిళలకు సుమంగలిగా దీర్ఘాయుష్షు, ఆర్థిక పరమైన కష్టాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

# కల్కి ఫ్యాన్స్‌కు బాడ్ న్యూస్

## ఓటీటీలో ఆ సీన్స్ కట్..!

**మన చౌరాస్తా, సినిమా :** రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన కల్కి 2898 ఏడీ సంచలన విషయం సాధించిన విషయం తెలిసిందే. సలార్ సినిమా తర్వాత ప్రభాస్ హీరోగా నటించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై భారీ హిట్ అందుకుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. ఈ సినిమాను రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు ప్రశాంత్ నీల్. ఇక కల్కి విషయానికొస్తే ఈ సినిమాకు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. ఎవడే సుబ్రహ్మణ్యం, మహానటి సినిమాల తర్వాత నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన సినిమా ఇది. ఈ సినిమాను చాలా పార్ట్స్ గా తెరకెక్కించనున్నారు నాగ్ అశ్విన్. కల్కి సినిమాలో ప్రభాస్ కర్ణుడిగా నటించాడు. ఇక ఈ సినిమా భారీ హిట్ అందుకోవడంతో పాటు కలెక్షన్స్ కూడా విపరీతంగా సొంతం చేసుకుంది. ఈ సినిమా ఏకంగా రూ.1000 కోట్లు దాటి కలెక్ట్ చేసింది. మహాభారత నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో చాలా మంది టాలీవుడ్ నటులు దర్శకులు కూడా కనిపించారు. ముఖ్యంగా దుల్కర్ సల్మాన్, విజయ్ దేవరకొండ క్యామియోలు ఆకట్టుకున్నాయి. ఇక కల్కి సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. కల్కి రెండు ఓటీటీల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ లో కల్కి సినిమా హిందీ వర్షన్ లో అందుబాటులో ఉంది. అలాగే అమెజాన్ ప్రైమ్ లో కల్కి తెలుగు వర్షన్ తోపాటు ఇతర భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్స్ లో ఈ సినిమా మూడు గంటలకు పైగా ఉంది. ఈ మూవీ నిడివి 3 గంటల 1 నిమిషం ఉంది. ఇక ఇప్పుడు ఓటీటీలో ఈ సినిమాను ట్రిమ్ చేశారు. 6 నిమిషాల సినిమాను కట్ చేసి స్ట్రీమింగ్ చేస్తున్నారు. నిజానికి ఈ సినిమా చాలా ల్యాగ్ ఉంది థియేటర్లలో చూసిన ఆడియన్స్ ఫీల్ అయ్యారు. ఇక ఇప్పుడు ఓటీటీలో 6 నిముషాలు కట్ చేశారు. ప్రభాస్ ఫస్ట్ ఫైట్ లో ఇద్దరు బడీ బిల్డర్స్ తో చేసే ఫైట్ ను కట్ చేశారు. అలాగే భైరవ ఎంట్రీలో కప్పు అనే డైలాగ్ ఇలా చాలా కట్ చేశారు.

